వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
బుధవారం, 6 మార్చి, 2024



## ఆర్బీఐ వ్యాసం, నినాదాల పోటీలో జిల్లాస్థాయి విజేతలుగా నిలిచిన ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

నర్సంపేట (వాయిస్ టుడే) ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా (ఆర్బీఐ) నిర్వహించిన క్విజ్ మరియు నినాదాల పోటీలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వరంగల్ జిల్లా స్థాయి విజేతలుగా నిలిచి 2000 రూపాయల చొప్పున బహుమతిని, ప్రశంసా పత్రాలను అందుకోనున్నట్లు హెచ్ఎం టి.జయ తెలిపారు. గతవారం ఆన్లైన్ లో వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల విజేతలను ఆర్.బి.ఐ అధికారి, వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు ప్రకటించినట్లు జయ తెలిపారు. వ్యాసం ,నినాదాలు, పోస్టర్ మూడు విభాగాలలో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించగా రెండు విభాగాలలో ఉప్పరపల్లి విద్యార్థులు విజేతలుగా నిలవడం అభినందనీయమన్నారు.

రాత్రికి రాత్రే నేను మిలియనీరుగా మారుతే ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను? అనే అంశంపై ఎనిమిదో తరగతి విద్యార్థి ఆర్.కీర్తన జిల్లాస్థాయి విజేతగా నిలిచి 2000 రూపాయల బహుమతి అందుకో నుందని, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ కొండి మాధవి గైడ్ టీచర్ గా వ్యవహరించిందన్నారు.సేవింగ్ అండ్ పవర్ ఆఫ్ కాంపౌండింగ్ అనే అంశంపై నిర్వహించిన నినాదాల పోటీలలో వెలిదె ఆకాష్ విజేతగా నిలిచి 2000 రూపాయల బహుమతి అందుకోనున్నాడని, తెలుగు స్కూల్ అసిస్టెంట్ వేముల మమత గైడ్ టీచర్ గా వ్యవహరించిందన్నారు. విద్యార్థులు కీర్తన,ఆకాష్ మరియు గైడ్ టీచర్లు మాధవి, మమతలను హెచ్ ఎం జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్ ,సంతోష్ కుమార్,బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, సుందర్, మురళి, రవీందర్, మోహన్ రావు, కృష్ణ, రమేష్, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు అభినందించారు.



## బిజెపి జిల్లా అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన వివిధ మండల అధ్యక్షులు

నర్సంపేట(వాయిస్ టుడే) భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ నీ,నర్సంపేట నియోజక వర్గ చేరికల కమిటీ ఇన్చార్జి డా.గోగుల రానా ప్రతాప్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలిసి, ధన్యవాదాల తెలిపారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు ,ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ,నల్ల బెల్లీ మండల అధ్యక్షులు బొడ్డి రెడ్డి ప్రతాప్ రెడ్డి ,నెక్కొండ మండల అధ్యక్షులు సొంటి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి ,దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ ,నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి , ఫ్లోర్ లీడర్ మినుముల రాజు ,కౌన్సిలర్ బానొట్ వీరన్న ,జుర్రు రాజు ,సీనియర్ నాయకులు గుడిపుడి రాధా కృష్ణ , వనపర్తి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా మట్టి దందా అక్రమార్కులకు అడ్డుకట్ట వేసిన తాసిల్దార్




(వాయిస్ టుడే చింతలపాలెం మండల రిపోర్టర్) (మార్చి 5-2024) సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పులిచింతల ముప్పు గ్రామాల కింద మునిగిన భూముల నుండి మట్టిని అక్రమంగా తరలిస్తున్న సమాచారం రాత్రి 11:30 12 :00 గంటల సమయంలో సమాచారం తెలిసిన వెంటనే మట్టితోలుతున్న ప్రదేశానికి వెళ్లారు. తాసిల్దార్. అడవి శాఖ రేంజ్ అధికారులు పోలీసు అధికారులు అందరూ కలిసి మట్టితోలుతున్న ప్రదేశానికి వెళ్లి చూడగా అక్కడ ఉన్నరెండు టిప్పర్లులను స్వాధీన పరుచుకున్నారు వాటికి మొదటి తప్పుగా రెండు టిప్పర్లకు గాను 20 వేల రూపాయలు జరిమానా విధించారు మరల ఎప్పుడైనా అక్రమంగా మట్టి దందా చేసిన ఎడల చట్టరీత్యా చర్య తీసుకోబడును అని హెచ్చరించడం జరిగింది.

## రావేల్లి యాదవ సంఘం అధ్వర్యంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణం



తూప్రాన్ మార్చి, 5. వాయిస్ టుడే ప్రతినిధి :- మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ రావేల్లి గ్రామ శివారులోని శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణం మంగళవారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లెబోయిన మహేష్ యాదవ్, బావని గౌరీ కృష్ణ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, బోల్లేబోయిన రమేష్ యాదవ్, చిత్తారి యాదవ్, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా బస్సు షెల్టర్లు

### ఎండలో బస్సు కోసం పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు
### సర్వీసు రోడ్డులో బస్సు వెళ్లకపోవడమే కారణం




మునగాల మార్చ్ 5 (వాయిస్ టుడే) మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ ముందు ఉన్న బస్సు షెల్టర్ నిరుపయోగంగా ఉండడంతో అనేక రకాల అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతుందని ప్రయాణికులు అంటున్నారు. కోదాడ నుండి సూర్యాపేట వెళ్లే పల్లె వెలుగు బస్సు గవర్నమెంట్ హాస్పిటల్ వరకు రాగానే హైవే వైపు వెళ్లడంతో కూతవేటు దూరంలో ఉన్న బస్సు షెల్టర్ నిరుపయోగంగా మారింది. ఇదిలా ఉండగా హైవే వైపు బస్సు వెళ్లడంతో ప్రయాణికులు బస్సు షెల్టర్ కంటే ముందుగా ఎండలో నిలబడి వస్తుంది అని ప్రయాణికులు అంటున్నారు. వెంటనే జిఎంఆర్ , ఆర్టీసీ వారు పల్లె వెలుగు బస్సులను సర్వీసు రోడ్డులో నడిచే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. అదేవిధంగా జిఎంఆర్ వారు గణపవరం క్రాస్ రోడ్డులో ప్రయాణికులు బస్సు కోసం వేచి ఉండే సమయంలో ఎండకు ఉండడం వానాకాలంలో వానకు ఉండడం చాలా ఇబ్బందిగా ఉండటం వలన వెంటనే అక్కడ ఒక బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

## నర్సరీ మరియు ఐ హెచ్ ఎల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి



మునగాల మార్చి 5 (వాయిస్ టుడే) మునగాల మండలంలోని నర్సింహుల గూడెం గ్రామ పంచాయతీలోని నర్సరీ మరియు ఐ హెచ్ ఎల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా అదనపు గ్రామీనాభివృద్ధి అధికారి బి. శిరీష.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాల సమయం కావున మొక్కలకి నీరు పోసి మొక్కలను కాపాడాలని ఆమె అన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిఐటీయు కన్వీనర్ పోచమని కృష్ణ



ఇబ్రహీంపట్నం: మార్చి5(వాయిస్ టుడే) విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు విద్యుత్తు స్తంభంపై నుండి పడిన లోయపల్లి గ్రామపంచాయతీ కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ పోచమ్మని కృష్ణ డిమాండ్ చేశారు. నాలుగు రోజుల క్రితం మంచాల మండలం, లోయపల్లి గ్రామంలో విధి లైట్లు వేస్తూ గ్రామపంచాయతీ కార్మికుడు రమేష్, ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం పై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. మూడు రోజులపాటు ఇబ్రహీంపట్నంలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించడం జరిగింది. చికిత్స కోసం 80,000 వరకు ఖర్చులు అయ్యాయని, అధికారులు మాత్రం ఎలాంటి ఆర్థిక సాయం చేయకుండా ఉండడంతో సిఐటియు నాయకులు అధికారులతో మాట్లాడడం జరిగింది. అధికారులు తాత్కాలిక ఆర్థిక సాయం అందించారని, కానీ అతని చికిత్సకు అయిన పూర్తి ఖర్చులు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికుడు నాలుగు నెలలు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించారని కావున ఈ నాలుగు నెలలు వేతనాలు అతనికి అందజేయాలని కోరారు. గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరు అన్ని పనులు చేయాలని చెప్పడంతో తమకు అనుభవం లేని పనులను కూడా చేయించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో ఐదారు నెలలుగా వేతనాలు అందక కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈరమల్ల వెంకటయ్య, టిఆర్ఎస్ నాయకులు జానయ్య, పంచాయతీ కార్మికులు కృష్ణ, కుమార్, శాలమ్మ పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందించిన తహసిల్దార్

మంచాల మండలం లోయపెల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం నుంచి పడి గాయాల పాలయిన గ్రామపంచాయతీ కార్మికుడు రమేష్ ను పరమర్శించిన తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి15000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం మంచాల తాసిల్దార్ ఎంవివి ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శి శోభ, గాయపడిన కార్మికుడు రమేష్ ఇంటికి వెళ్లి, తాత్కాలిక సాయం కింద గ్రామ పంచాయతీ నుండి10000నగదు పంచాయతీ కార్యదర్శి శోభ అందజేశారు. తాసిల్దారు ఎంవివి ప్రసాద్ రావు, వ్యక్తిగతంగా 5000లతో నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది.




## జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు సమస్యలపై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధికారులకు పలు సూచనలు అందజేశారు.ఆలేరు,భువనగిరి నియోజకవర్గాలకు సరిపోను మిషన్ భగీరథ నీటిని అందించాలని తెలిపారు. ఆలేరు నియోజకవర్గం లోని ఆలేరు పట్టణం,గుండాల మండలానికి వాటర్ సరిపోను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తాగునీటి కోసం ఈ ప్రభుత్వం సుమారు రెండు కోట్లకు పైగా ఖర్చు కోసం కేటాయించిందన్నారు. దీంతోపాటు ఈ ఎండాకాలంలో మరిన్ని నిధులను తాగునీటి కోసం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ సమస్యలను రివ్యూ సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా పలుచోట్ల ప్రోటోకాల్ మార్చి కార్యక్రమాలు శిలాఫలకాలు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారాని ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కావద్దని తెలిపారు. గుండాల మండల కేంద్రంలో సర్పంచ్ పేరు మరిచిపోయి,పదవి కాలం అయిపోయిన ఎమ్మెల్యే పేరు పెట్టడం ఎంతవరకు సమంజసం అని అడిగారు. దీంతోపాటు తుర్కపల్లి మండలం నుండి యాదగిరిగుట్ట వరకు నిర్మాణం చేస్తున్న రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఇప్పటివరకు యాదాద్రి జిల్లాలో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు. ఇక మీదట కూడా ఇదే సమన్వయం కొనసాగించాలని ఆయన తెలిపారు. ఎలక్షన్స్ సమయంలో పార్టీలు ఉండాలని,ఎలక్షన్స్ తర్వాత గ్రామాలు,పట్టణాలు అభివృద్ధి జరగాలన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు.. హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు దుర్మరణం

ఈ (బుధవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో కారులో ఉన్న ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని నల్లగుట్ట వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. మృతులంగా హైదరాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతుల్లో ఇ?ద్దరు మహిళలు ఉన్నారు. వారంతా తిరుపతికి వెళ్లి వస్తుండగా ప్రమాదం బారిన పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

## నేను ఏ పార్టీలోనూ చేరడం లేదు

### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్



హైదరాబాద్, మార్చి 5: తాను బీజేపీలో చేరుతున్నట్టు జరుగుతున్న ప్రచారాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ ఖండించారు. తాను ఏ పార్టీలోనూ చేరటం లేదని స్పష్టంచేశారు. కేసీఆర్ నాయకత్వంలో తాను ప్రాతినిధ్యం వహించిన వర్ధన్నపేట నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశానని తెలిపారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగానే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని ఖండిస్తున్నానని తెలిపారు. కేసీఆర్‌తో నాయకత్వంలోనే కొనసాగుతానని స్పష్టంచేశారు. ఇతర పార్టీల నేతలు తన గురించి చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని శంకర్ విజ్ఞప్తి చేశారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలి

### - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కలిసి ఆవిష్కరించారు. దొడ్డి కొమురయ్య విగ్రహం ఆవిష్కరణ తర్వాత పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా విగ్రహావిష్కరణకు విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని,ఎమ్మెల్యే మందుల సామేల్ ని డప్పు డోళ్ల తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కురుమ కుల సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంకు ఆజ్యం పోసిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని,భూమి,భుక్తికోసం.. వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అని కీర్తించారు.1927 ఏప్రిల్ 3న జన్మించిన రైతాంగ వీరుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి యోధుడు దొడ్డి కొమురయ్య అని, భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అన్నారు. జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడివెండి గ్రామంలో యాదవ వంశంలో దొడ్డి కొమురయ్య జన్మించారన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర అని తలుచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చే వ్యక్తి దొడ్డి కొమరయ్యని అన్నారు. కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబములో జన్మించిన కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అని తెలుపుతూ దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధించాలని కోరారు. కురుమలత ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం లభిస్తుందని బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఒకప్పుడు నిజాం పాలనలో నల్గొండ జిల్లాలో భాగంగా ఉన్న కడివెండిలో పేదలు, సామాన్యుల బతుకులు దారుణంగా ఉండేవని.భూమి, పంట, పశువులు, పారే నీళ్లపైనా ప్రజలకు హక్కులు ఉండాలని దొడ్డి కొమురయ్య గ్రామాల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. బానిసత్వాన్ని నిర్మూలించేందుకు గ్రామగ్రామానా సమావేశాలు పెట్టి ప్రజల్ని ఏకం చేశారన్నారు.

